



సిరిసిల్ల రూరల్: జిల్లెల్లలో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు,నేతలు, పెద్దూరులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ సత్యనారాయణ,నేతలు

# రామన్నకు మద్దతుగా..

- సిరిసిల్ల నియోజకవర్గంలో జోరందుకున్న ప్రచారం
- గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు
- లక్షకు పైగా మెజార్టీ అందించాలని పిలుపు





సిరిసిల్ల రూరల్: నేరెళ్లలో వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేసిన ప్రజాప్రతినిధులు, చీర్లవంచలో ఇంటింటా ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు,నేతలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 2: బీఆర్ ఎస్ సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి, అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా దీవించాలని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ప్రజలను కోరారు. గురువారం తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతితో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఓటర్లను కలుస్తూ, అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కొమ్మెటి రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కోడి అంతయ్య, కర్కబోయిన కుంటయ్య, ప్యాక్స్ మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ సతీశ్‌రెడ్డి, విండో డైరెక్టర్ అబ్బడి అనిల్‌రెడ్డి, బీఆర్ ఎస్ గ్రామాధ్యక్షుడు అబ్బడి తిరుపతిరెడ్డి, పడిగెల రాజు, మీరాల భాస్కర్‌యాదవ్, ఏసీరెడ్డి రాంరెడ్డి, పొన్నం లక్ష్మణ్, మోర నిర్మల, రామలక్ష్మి, గోట్ల ఐలయ్యయాదవ్, రశీద్, అఫ్రోజ్ పాల్గొన్నారు. నేరెళ్లలో బీఆర్‌ఎస్ నేతలు వేణుగోపాలస్వామి ఆలయంలో మంత్రి కేటీఆర్‌కు లక్షకుపైగా మెజార్టీ రావాలని పూజలు చేశారు. ఓబులాపూర్ దర్గాలో ప్రార్థనలు చేసి, తంగళ్లపల్లి, తాడూరు, చీర్లవంచ, చిన్నలింగాపూర్, మండెపల్లి, అంకిరెడ్డిపల్లె, గోపాలరావుపల్లెలో ప్రచారం చేశారు. సర్పంచులు అంకారపు అనిత, బొబ్బల మంజుల, శివజ్యోతి, సురభి సరిత, జక్కుల రవీందర్, గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు దుర్గాప్రసాద్, కళ, విండో డైరెక్టర్ రవీందర్‌రావు, కొండల్‌రావు, గంగు పరశురాములు, మల్లేశం, దొంతినేని చంద్రారావు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, వేల్పుల రాజు, శ్రీకాంత్, పాపారావు, కొగిలంచ బ్రహ్మం, బండి జగన్, కనకరాజు, అనిల్‌గౌడ్ ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు, రాజీవ్‌నగర్, చంద్రంపేట, రగుడులో బీఆర్‌ఎస్ నేతలు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. కౌన్సిలర్లు లింగపల్లి సత్యనారాయణ, ఒగ్గు ఉమ, రాజేశం, విడుగురాళ్ల బాలరాజుగౌడ్, షేక్ అలీ, శ్రీనివాస్ ఉన్నారు.



ముస్తాబాద్: మ్యానిఫెస్టోను చూపుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## చీకోడులో ఇంటింటి ప్రచారం

ముస్తాబాద్, నవంబర్ 2: సిరిసిల్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చీకోడులో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ రైతు బంధు సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్‌రావు, గ్రామాధ్యక్షుడు బనుక నాగరాజు, ఉపసర్పంచ్ గున్నాల నాగరాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, ఏఎంసీ డైరెక్టర్ ఆంజనేయులు, పోతిరెడ్డి రాజయ్య, కోటగిరి దేవేందర్, కరెడ్ల మల్‌రెడ్డి, యువకులు గున్నాల రాజు, కరెడ్ల రాజిరెడ్డి, బూస మల్లేశ్, పోగుల వెంకట్‌రెడ్డి, పిట్ల ఎల్లం, గున్నాల గణేశ్‌గౌడ్, పోతిరెడ్డి సాయిలు, మేకల మల్లేశ్, కరెడ్ల రమేశ్ రెడ్డి, శాగ రవి, హోనాజీపేట చంద్రయ్య, బోయ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ప్రచార జోరు

సిరిసిల్ల టౌన్, నవంబర్ 2: జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వార్డుల వారీగా ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు ఇంటింటికీ వెళ్లి మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లను అభ్యర్థించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ 3వ వార్డులో పాల్గొని మంత్రి కేటీఆర్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు సికిందర్ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద వాహనదారులకు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను అందజేశారు.

## ఎల్లారెడ్డిపేటలో ప్రచారం


ఎల్లారెడ్డిపేట, నవంబర్ 2: మండల కేంద్రంతో పాటు హరిదాస్‌నగర్, వెంకటాపూర్, అగ్రహారంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక ప్రచారం చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, మాజీ చైర్మన్లు అందె సుభాష్, కొండ రమేశ్‌గౌడ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మామిండ్ల తిరుపతిబాబు, ఉప్పుల మల్లేశం, చాకలి దేవయ్య, సిరికొండ నాగరాజు, కోల నర్సయ్య ఉన్నారు.

## పేదలకు భరోసా బీఆర్‌ఎస్ పథకాలు

గంభీరావుపేట, నవంబర్ 2: ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన పథకాలతో పాటు కొత్త మ్యానిఫెస్టో పేదలకు భరోసాగా నిలువనుందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్ పేర్కొన్నారు. లింగన్నపేటలో గురువారం కొత్త మ్యానిఫెస్టోపై ఓటర్లకు అవగాహన చేస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, ఉపసర్పంచ్ దుబాసి రాజు, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, చేరాల వెంకటస్వామిగౌడ్, బిల్లా గోపాల్, కృష్ణమూర్తి, చింతల కిష్టయ్య, పాపారావు, శివయ్య, రాజు, వార్డు సభ్యులు ఉన్నారు.



గంభీరావుపేట: లింగన్నపేటలో కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నేతలు



ఎల్లారెడ్డిపేట: హరిదాస్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ, నాయకులు





సిరిసిల్ల టౌన్: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, సిరిసిల్ల పాతబస్టాండ్‌లో వాహనదారులకు మ్యానిఫెస్టో పత్రాలు అందజేస్తున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

## కల్లోలిత పల్లెల్లో కేంద్ర బలగాల కవాతు

వీర్నపల్లి, నవంబర్ 2: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కల్లోలిత పల్లెల్లో కేంద్ర సాయుధ బలగాలు గురువారం కవాతు నిర్వహించాయి. సీఐ శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంతోపాటు గర్జనపల్లి, రంగంపేటలో ప్రధాన వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఇక్కడ ఎస్ఐ నవత, హెడ్ కానిస్టేబుల్ బాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## 11 మందికి ఏడాది జైలు శిక్ష

గాంధీ చౌక్, నవంబర్ 2: ప్రభుత్వ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన 11 మందికి సంవత్సరం జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.3వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు .. 2015 మార్చి 19న కోనరావుపేట మండలం నిమ్మపల్లికి చెందిన ఉప్పర కులస్తులు తమకు మాల కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని మండల రెవెన్యూ కార్యాలయంలోకి ప్రవేశించి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఈ ఘటనపై అప్పటి మండల రెవెన్యూ అధికారి నాగరాజమ్మ కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి నిందితులు జవ్వాజి విమల, కమ్మరి చంద్రకళ, మ్యాదరి దేవయ్య, బండ రాజయ్య, బండ సత్తయ్య, పూజం రాజయ్య, కొడిపాల గంగాదర్, పూజం లింబయ్య, రెడ్డిమల్ల లచ్చయ్య, మ్యాదరి మధుకర్, జవ్వాజి గంగాధర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణాధికారి మాలకొండ రాయుడు కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున చెలుమల సందీప్ వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ మోహన్ నాయక్ తొమ్మిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితులకు శిక్ష విధించారు.

## లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి విరాళం

సిరిసిల్ల రూరల్, నవంబర్ 2: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని చారిత్రకమైన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు గురువారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా సెస్ చైర్మన్‌కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, ఎంపీటీసీ కోడి అంతయ్య, పెద్దూరి తిరుపతి, మచ్చ ఆంజనేయులు, సామల రమేశ్, జలగం అమరేందర్‌రావు, రాపెల్లి ఆనందం ఉన్నారు.

## అభ్యంతరకర పోస్టులపై చర్యలు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కులం, మతం, పార్టీలు, వ్యక్తులను టార్గెట్ చేస్తూ అభ్యంతరకర పోస్టులను వాట్సాప్, ఫేస్‌బుక్‌లో పెడితే చర్యలు తీసుకుంటామని సీఐ శశిధర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రతి వాట్సాప్ గ్రూప్‌ను పోలీస్‌వారు మానిటరింగ్ చేస్తుంటారని ఎవరైనా అభ్యంతరకర పోస్టు చేసినా, పార్వర్డ్ చేసిన అడ్మిన్ వెంటనే తొలగించాలని సూచించారు. రిపీట్ చేస్తే సదరు వ్యక్తిని వెంటనే రిమూవ్ చేయాలన్నారు. లేకపోతే గ్రూప్ అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.

## కాంగ్రెస్ అంటేనే బోగస్



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 2: కాంగ్రెస్ అంటేనే బోగస్ పార్టీ అని ప్రజలు భావిస్తున్నారని బీఆర్‌ఎస్ యువజన విభాగం పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అధికారం కోసం, ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల్లోకి వస్తున్నారన్నారు. కాంగ్రెస్ నేతలు చెబుతున్న ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతమున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, మరిన్ని సంక్షేమ పథకాలు రావాలన్నా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వరుణ్, అంజాద్, షాదా, అమ్ము, నరేశ్‌యాదవ్, మునీర్, గబ్బర్ పాల్గొన్నారు.